క్లుప్తంగా

రైతుల పక్షపాత ప్రభుత్వమిది



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులకు ఎరువులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1,088ల విలువైన ఎరువుల బస్తాను రైతుకు కేవలం రూ.266 లకే అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్, వైస్ ఎంపీపీ డి.వివేకానంద, కౌన్సిలర్ బచ్చు జగన్, సర్పంచ్ నర్తు వరప్రసాద్, నీలాపు సారథి, నీలాపు ఢిల్లీ, పిలక సంతు, నర్తు ప్రేమ్‌కుమార్, ఇసురు తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కవిటి: మండలంలోని జగతి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేస్తూ బదిలీపై వెళ్లిన హెచ్ఎం అర్జునరావు, పలువురు స్కూల్ అసిస్టెంట్లకు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ పూడి వరప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

సంతబొమ్మాళి: మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోత మహాలక్ష్మి అప్పన్న మెమోరియల్ వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కోత అప్పాజీ మరియు లమ్మత నారాయణమ్మ మెమోరియల్ ప్రతిభా పురస్కారాలను అస్సాం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోత రవి చేతులమీదుగా గురువారం అందజేశారు. 2022–23 సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా మేనేజర్ నాగార్జున, సంస్థ సభ్యులు మధు, సతీష్, ధర్మారావు, శ్రీనివాసరావు, హెచ్ఎం కోత చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీదిరి పరామర్శ

పలాస: మండలంలోని కేదారిపురం గ్రామానికి చెందిన బోడసింగి లక్ష్మణరావు ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉంగ సాయికృష్ణ, కొర్ల సంతు, దువ్వాడ రవి తదతరులు ఉన్నారు.

తక్షణ సాయం అందజేత

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామానికి చెందిన గాలి చిన్నారావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి చేతులమీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, వైఎస్సార్‌సీపీ నేతలు బుడ్డెపు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పశుదాణా పంపిణీ

కంచిలి: మండలంలోని మండపల్లి గ్రామంలో ఉన్న సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాన ప్రస్థాశ్రమంలో సేద తీరుతున్నటువంటి గోవులకు అవసరమైన పశుదాణాను సోంపేటకు చెందిన సానా శ్రీనివాసరావు, హైమావతి దంపతులు నిర్వాహకులకు అందజేశారు. వీరు నెలకు రూ.4,500లు చొప్పున, ఏడాదికి గాను రూ.54 వేల విలువ గల దాణా ఇవ్వడానికి అంగీకరించారు. ఈ మేరకు దాణాను గురువారం పంపిణీ చేశారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం రూరల్: తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. మండలంలోని ఈదుపురం ఉన్నత పాఠశాలలో చదువుకున్న తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన భువన్ బిసాయి గత కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు గురువారం ఆయనకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

పార్టీ అండగా ఉంటుంది

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పంచాయతీకి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా సేవలు అందించిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బర్రి బలరాంరెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం పరామర్శించారు. ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఆమెతో పాటు కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్య రెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, దక్కత నూకయ్యరెడ్డి, ఆశి పురుషోత్తం, ఉప్పాడ రాజారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, బదకల మోహన్‌దాస్, రంగాల కృష్ణారెడ్డి, ఇసురు పరుశురాం, భాస్కర్‌రెడ్డిలు ఉన్నారు.

ప్రగతికి చిరునామా..

జగనన్న పాలన



కవిటి: పింఛన్లు పంపిణీ చేస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- నూతన పింఛన్లు పంపిణీ

ఇచ్ఛాపురం రూరల్: నాలుగున్నరేళ్ల సీఎం వైఎస్ జగనన్న పాలన ప్రగతికి చిరునామా అని జిల్లా పరిషత్ చైర్‌పర్సర్ పిరియా విజయ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు ఎటువంటి సిఫార్సులు లేకుండా వలంటీర్లే పింఛన్లకు దరఖాస్తు చేయిస్తున్నారని తెలియజేశారు. అనంతరం కొత్తగా మంజూరైన 458 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

మందస: రాష్ట్రంలోని అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయని కొంకడాపుట్టి, బొగాబంద సర్పంచ్‌లు మజ్జి కుమారచంద్ర, రౌతు జయలక్ష్మి, క్లస్టర్ ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్‌లు అన్నారు. మండలంలోని కొంకడాపుట్టి సచివాలయంలో కొత్తగా మంజూరైన పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సవర బాబురావు, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ అన్నారు. పట్టణంలోని 5 గ్రామ సచివాలయాల పరిధిలో ఇటీవల కొత్తగా మంజూరైన వివిధ రకాల పింఛన్లను గురువారం ఆమె అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సత్తారు సత్యం, ఎంపీడీవో హెచ్.వి.రమణమూర్తి, ఈవో బి.రామారావు, ఎంపీటీసీ వి.శ్రీధర్ రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు గండి అప్పలరెడ్డి, డి.కుశుడు, డి.శ్రీనివాస్, ఎం.శంకర్, పి.శ్రీనివాస్, వైశ్యరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన సంక్షేమ పెన్షన్లను ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహూ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలక సంఘం పరిధి బెల్లుపడ సచివాలయం, 6, 11 సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



మందస: కొత్త పింఛన్లను అందిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



టెక్కలి: కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు



ఇచ్ఛాపురం: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ప్రతి ఇంటికీ

స్వచ్ఛమైన నీరు అందిస్తాం



వృద్ధుడితో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- రూ.100 కోట్లతో ప్రాజెక్టుకు రూపకల్పన
- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్నటువంటి 31 వార్డుల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో వార్డు కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి మాట్లాడుతూ.. రూ.100 కోట్లతో అతి పెద్ద ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని, జంట పట్టణాలకు మరో యాభై ఏళ్ల వరకు తాగునీటికి ఎటువంటి ఆటంకం లేకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం తాగునీటి సమస్యను గుర్తించి ఇటువంటి నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. కాశీబుగ్గ సంత మైదానంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, మరమ్మతులు చేపట్టి విశాలమైన సంత మైదానంగా మార్చామని పేర్కొన్నారు. బస్టాండ్‌కు ఆనుకుని ఉన్నటువంటి మీసేవా భవనంపై మహిళా మార్టు నిర్మిస్తామని, బస్టాండ్‌ను సైతం ఆధునికీకరిస్తామని వెల్లడించారు. అనంతరం పోలీసు కాలనీ, హైస్కూల్ రోడ్డు, నిత్యానందనగర్, త్రిపాఠి క్వార్టర్స్, బంకేశ్వరమ్మ రోడ్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, సీహెచ్‌సీ చైర్మన్ భవానీశంకర్, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్, ప్రభుత్వ విప్ శంకర్ పండా, నాయకులు శిష్టు గోపి, పోతనపల్లి హరిప్రసాద్, దున్న సత్యం, అంబటి ఆనంద్, బమ్మిడి సంతోష్‌కుమార్, మార్పు యుగంధర్, పిచ్చుకల అజయ్, బల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

సోంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట సచివాలయం–1 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. నవరత్నాల పథకాలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరిందని పేర్కొన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ పాడుగు కామేష్, పార్టీ నాయకులు నెహ్రూ, వెంకన్న, ఢిల్లీ, గంగాదర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీ అంత్యక్రియలు పూర్తి



అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని మూలిపాడు గ్రామానికి చెందిన తెంబ వాసుదేవరావు సోంపేటలో పంచాయతీరాజ్ విస్తరణాధికారిగా పనిచేస్తూ గుండెపోటుతో మరణించారు. సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన ఆయన ఈ ప్రాంతంలో పనిచేస్తూ మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని చురుకుగా పనిచేసేవారు. ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అందరి మన్ననలు అందుకున్నారు. సోంపేటలో మరణించిన ఆయన భౌతికకాయాన్ని మూలిపాడు తీసుకువచ్చి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, డీసీటీవో బడే కామరాజు, రైల్వే అసిస్టెంట్ ఇంజినీర్ తెంబ నారాయణరావు, విశ్రాంత ఎంపీడీవో తెప్ప పాండురంగారావు, కేఎస్‌పీఎస్ నాయకుడు మిస్క కృష్ణయ్య, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొత్తపల్లి మోహనరావు, ఎరుమోక తులసీదాసు, సంక కాళిదాసు, పిలక శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, దడ్డ కిరణ్‌కుమార్, రట్టి లింగయ్య, తెలుకుల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథులకు బీమా సదుపాయం



బీమా నమోదు చేయిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్ తదితరులు

టెక్కలి: గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఎస్.మోహన్ అన్నారు. మండలంలోని మేఘవరం పంచాయతీ పరిధి గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులకు గురువారం బీమా నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.కామన్న, జె.చంద్రరావు, ఎస్.హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామారావుకు సన్మానం



ఎమ్మెల్సీ నర్తు రామారావును సత్కరిస్తున్న దృశ్యం

కంచిలి: మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులను ఇచ్ఛాపురం నియోజకవర్గ యాదవ సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. వీరితోపాటు ఆ సామాజిక వర్గానికి చెందిన కంచిలి పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఏఎంసీ అధ్యక్షుడు బతకల మోహనరావులను సైతం సత్కరించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, నర్తు నరేంద్రయాదవ్, ఇప్పిలి కృష్ణారావు, కొల్లి ఈశ్వరరావు, తడక జోగారావు, పీఎం తిలక్, పిలక సంతోష్, యాదవ సంఘ ప్రతినిధులు దట్టి అజయ్‌కుమార్, కొర్రాయి వాసుదేవరావు, సాలిన లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఖో-ఖో పోటీలకు ఎంపికలు నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం ఖో–ఖో పోటీల్లో అండర్–14, 17 విభాగాలకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఎంఎస్‌వోలు చంద్రశేఖర్, పైల గజేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 94909 01190, 96184 26140 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఇచ్ఛాపురం: ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర పాటల పోటీల విజేతలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ బహుమతులను అందజేశారు. గురువారం జ్ఞానభారతి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు పిలక రాజలక్ష్మి, ఉలాల భారతిదివ్య, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

భాస్కరరావు మరణం తీరని లోటు



భాస్కరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పలాస: ఎమ్మార్పీఎస్ టెక్కలి డివిజన్ నాయకుడు పొట్నూరు భాస్కరరావు మృతి సంఘానికి తీరని లోటని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల భాస్కరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన స్వగ్రామం చెరుకుపల్లిలో, పలాస మండలానికి చెందిన నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఉర్నాన అప్పలరాజు, మనోహర్, ప్రశాంత్, కూర్మానం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అల బృందావనంలో...!

జగన్నాటక సూత్రదారి మహావిష్ణువు అవతారాల్లో ఒకటైన అవతారం శ్రీకృష్ణావతారం. లోక కల్యాణం కోసం కృష్ణుడిగా జన్మించిన నల్లనయ్య జన్మాష్టమి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఇస్కాన్ ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. కన్నయ్య వేషధారణల్లో చిన్నారులు ముద్దులొలికించారు. గోవర్ధన గిరిధారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: కన్నయ్య వేషధారణలో చిన్నారి శ్రీయన్సీ



కాశీబుగ్గ: రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



కంచిలి: కృష్ణాష్టమి వేడుకల్లో నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు



ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురంలో కృష్ణాష్టమి వేడుకలు



మందస: చిన్ని కృష్ణుని వేషధారణలో ఓ చిన్నారి



టెక్కలి: యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణుడి ప్రతిమతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



సోంపేట: రవీంద్రభారతి పాఠశాలలో వివిధ వేషధారణల్లో చిన్నారులు



కవిటి: ఆర్.బైరిపురం సీతారామాలయంలో జన్మాష్టమి వేడుకలు



కవిటి: పెద్ద ఎర్రగోవిందపుట్టుగ పాఠశాలలో చిన్నారుల సంబరాలు



కవిటి: కల్యాణి పాఠశాలలో జన్మాష్టమి వేడుకల్లో చిన్నారులు

నేడు స్కూల్ గేమ్స్‌కు ఎంపికలు

మందస: మండలంలోని హరిపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్–14, 17 కేటగిరీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలకు శుక్రవారం ఎంపికలు జరుగుతాయని మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ సవర రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో హాజరవ్వాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

టెక్కలి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ ఎస్.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రావివలస సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వెల్లడించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం, శ్రీనివాసానగర్, ఎన్టీఆర్ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, రోటరీనగర్, ఆర్టీసీ గ్యారేజ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.